

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
పాఠకులకు, ప్రకటనకర్తలకు, జర్నలిస్టులకు మరియు శ్రేయోభిలాషులకు
ఎంగిలి పూల
బతుకమ్మ
శుభాకాంక్షలు
గడ్డం నాగరాజు గౌడ్
తరంగాలు జాతీయ దినపత్రిక చైర్మన్ & ఎడిటర్




వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి
ఎంగిలి పూల బతుకమ్మ
శుభాకాంక్షలు
అబ్బిడి రాజిరెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
ఎద్దు సత్యనారాయణ
మండలపార్టీ అధ్యక్షులు వర్ధన్నపేట
పోశాల వెంకన్నగౌడ్
జిల్లా నాయకులు
మహ్మద్ చోటు
జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు
నిమ్మాని శేఖర్‌రావు
రాష్ట్ర PCC లీగల్ సెల్ వైస్ చైర్మన్

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
02 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 112
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## నేటినుంచి ఉభయ రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

**తిరిగి 14న తెరుచుకోనున్న పాఠశాలలు**

అమరావతి/హైదరాబాద్


ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స్కూళ్లకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. బుధవారం అక్టోబర్ 2న గాంధీజయంతి కాగా, 3 నుంచి సెలవులు ప్రకటించారు. తిరిగి 14న స్కూళ్లు తెరచుకోనున్నాయి. ఇదే క్రమంలో ఏపీలో పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టీచర్ల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని దసరా సెలవుల తేదీలను ఒక రోజుకు ముందుకు మార్చారు. తొలుత -మిగతా 2 లో

# తప్పుడు వాగ్దానాలతో తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

- ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం
- 370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామన్న పార్టీ మేలు చేస్తుందా
- కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలం
- కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే దాని లక్ష్యం
- హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

చండీగఢ్

హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు -మిగతా 2 లో








## పలు రాష్ట్రాలకు కేంద్రం వరద సాయం

**ఎపికి రూ.1,036 కోట్లు..తెలంగాణకు రూ.416.80 కోట్లు..**

న్యూఢిల్లీ,

దేశ వ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాలకు కేంద్ర హోం శాఖ రూ.5,858.60 కోట్లు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ వాటాలో భాగంగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డీఆర్ఎఫ్), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) అడ్వాన్స్ నుంచి 14 రాష్ట్రాలకు ఈ మేరకు హోంశాఖ నిధులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా -మిగతా 2 లో




## మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

- ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం
- పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు
- ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు

హైదరాబాద్,

మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు -మిగతా 2 లో



## నేటినుంచే బతుకమ్మ సందడి

**ఊరూవాడా ఇక సందడే సందడి**
**శరన్నవరాత్రికి సిద్ధమయిన అమ్మవారి ఆలయాలు**

నిజామాబాద్

శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ ఈ రెండు కలగలిపి రావడంతో తెలుగు రాష్ట్రాల్లో సందడి నెలకొననుంది. బెంగాల్లో దుర్గా నవరాత్రులు వైభవంగా -మిగతా 2 లో

# మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ


- మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్
- ఎమ్మెల్యేలతో కలసి అంబర్‌పేటలో పర్యటన
- బాధితులకు భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు




హైదరాబాద్,

మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, -మిగతా 2 లో

## బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం



- మంటల్లో చిక్కుకొన్న స్కూల్ బస్సు
- 25 మంది చిన్నారులు మృతి

బ్యాంకాక్,

థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ఘటనలో మొత్తం 25మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో -మిగతా 2 లో

## హైదరాబాద్‌లో డీజే సౌండ్‌లపై నిషేధం

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఉత్తర్వులు ఇచ్చిన కమిషనర్ సివి ఆనంద్



హైదరాబాద్

హైదరాబాద్‌లో డిజె సౌండ్‌లపై పోలీసులు నిషేధం విధించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఊరేగింపులు, వేడుకల సందర్భంగా విపరీత శబ్ద కాలుష్యానికి దారి తీస్తున్న డీజేలపై హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. డీజే సౌండ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని 100కు భారీ సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో -మిగతా 2 లో

# తప్పుడు వాగ్దానాలతో తప్పదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే అసాధ్యం అని భావిస్తోంది. అందుకే దేశభక్తుల ఐక్యతను నాశనం చేసేందుకు ఆ పార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. రాష్ట్రంలో



భాజపా పదేళ్లుగా అధికారంలో ఉందని, ఇక ప్రజలు తమకు అధికారం అప్పగిస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ విషయంలోనూ ఇదే విధంగా అపోహ పడింది. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఇదే చేసింది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) వెనక్కి తీసుకొస్తామని ఎన్నడైనా చెప్పిందా..?పాకిస్థాన్‌కు మద్దతుగా ఉండే ఆ పార్టీ.. హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా..? అని ప్రశ్నించారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

# మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

(మొదటి తరువాయి)

సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూటో.. దిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత వాసులను



అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగెట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు.

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

(మొదటి తరువాయి)

చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళు ,, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు. అక్కడి ప్రజలు ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే అధికారులు ఆ ఇళ్లను కూల్చివేయనున్నారు.

# హైదరాబాద్‌లో డీజే సౌండ్‌లపై నిషేధం

(మొదటి తరువాయి)

సమీక్షించిన పోలీసులు.. డీజేలపై నిషేధం విధించాలని నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నగర పరిధిలో ఇకపై మతపరమైన ర్యాలీల్లో ఎలాంటి డీజేలనూ ఉపయోగించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భారీ శబ్దాలతో డీజేలు పెట్టి సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. అయితే సౌండ్ సిస్టమ్‌లను మాత్రం పరిమిత స్థాయిలో అనుమతిస్తున్నట్లు వెల్లడించారు. సౌండ్ సిస్టమ్ పెట్టడానికి కూడా పోలీస్ క్లియరెన్స్ తప్పనిసరని స్పష్టం చేశారు. నాలుగు జోన్లలో సౌండ్ సిస్టమ్‌లు పెట్టడానికి డెసిబిల్స్‌ను నిర్దేశిస్తూ కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. జనావాసాల ప్రాంతంలో ఉదయం 55 డెసిబెల్స్‌కు మించి పెట్టరాదని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో 45డెసిబెల్స్‌కు మించరాదని హుకుం జారీ చేశారు. మతపరమైన ర్యాలీల్లో బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా డీజేలు పెట్టినా, సౌండ్ సిస్టమ్స్ పరిమితికి మించి పెద్దపెద్ద శబ్దాలతో హంగామా చేసినా ఐదు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. పదే పదే నిబంధనలు ఉల్లంఘిస్తే రోజుకు రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తామని నగర పోలీసులు హెచ్చరించారు. వినాయక చవితి, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు సహా బత్తుకమ్మ వంటి పండగలకు డీజేలు పెట్టడం అనేది ఈ రోజుల్లో సర్వసాధారణం అయిపోయింది. అయితే దీని వల్ల కొంత మంది ఇబ్బందులకు గురవుతున్నారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు భారీ శబ్దాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్తున్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారు పరిమితికి మించిన శబ్దాలతో తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు, వినికిడి సమస్యలు, అలాగే ఆస్పత్రుల్లో ఉన్న రోగులు సైతం భారీ శబ్దాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలు సైతం ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. అందుకే డీజేలను నిషేధిస్తున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టమ్‌లు మాత్రం పరిమితి మించకుండా వాడుకోవచ్చని చెప్తున్నారు. నిబంధనలు అతిక్రమించకుండా ఆహ్లాదకరమైన వాతారవణంలో పండగులు నిర్వహించుకోవాలని హైదరాబాద్ పోలీసులు చెప్తున్నారు. డీజేల అంశంపై ఇటీవల బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాజా సింగ్, పాషాఖాద్రీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాచకొండ సీపీ సుధీర్ బాబుతో పాటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. డీజేలపై నియంత్రణ అవసరాన్ని వివరిస్తూ సీవీ ఆనంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెండేళ్లుగా డీజేలతో పెద్ద ఎత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతుందని, ఈ సారి శృతిమించి జరిగిందని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆరా తీశారని సీపీ తెలిపారు. డీజేలపై నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# నేటినుంచి ఉభయ రాష్ట్రాల్లో స్కూళ్లకు సెలవులు

(మొదటి తరువాయి)

అక్టోబర్ 4 నుంచి 13 వరకు సెలవులను ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి అభ్యర్థనలు రాగా.. ఈ సెలవులను అక్టోబర్ 3 నుంచి 13 వరకు మార్చారు. 14న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ నెలలో అటు తెలంగాణ.. ఇటు ఆంధ్రప్రదేశ్ లోని స్కూళ్లు, పాఠశాలలకు సెలవులే సెలవులు ఉండనున్నాయి. ఈ సంవత్సరంలో అత్యధికంగా ఈ నెలలోనే ఎక్కువ పండుగులు వచ్చాయి. దసరా, దీపావళి పండుగలు ఒకే నెలలో రావడంతో విద్యార్థులకు భారీగా సెలవులు లభించాయి. ఈ రెండు పండుగుల దృష్ట్యా అక్టోబర్ నెలలో ఏకంగా స్కూల్స్ 16 రోజుల పాటు మూతపడనున్నాయి. అక్టోబర్ 3 నుంచి 14 వరకు ఏపీలో దసరా సెలవులు ప్రకటించగా.. అక్టోబర్ 2 నుంచి 14 వరకు ఏకంగా 13 రోజుల పాటు తెలంగాణ సర్కార్ దసరా సెలవులు ప్రకటించింది. తెలంగాణలో బతుకమ్మ సంబరాలు కూడా దసరా పండుగ ముందు ప్రారంభం కానున్నాయి. ఈ సంబరాలు మొత్తం 9 రోజులు ఉంటాయి. ఎంగిలి బతుకమ్మ పండుగ అక్టోబర్ 2న ఉండనుంది. ఆరోజు ఎలాగో గాంధీ జయంతి కాబట్టి.. పాఠశాలలకు అఫీషియల్ హాలిడే. అక్టోబర్ 31న దీపావళి పండుగ సందర్భంగా.. స్కూల్స్, కాలేజీలకు సెలవు ఉంటుంది. అక్టోబర్ 20, 27 తేదీల్లో ఆదివారాలు కూడా కలిపి ఏకంగా ఈ నెల దాదాపుగా 16 రోజులు విద్యార్థులకు సెలవులు ఉంటాయి. అంటే.. అక్టోబర్‌లో స్కూల్స్ పని చేసేది కేవలం 14 రోజులు మాత్రమే.

# పలు రాష్ట్రాలకు కేంద్రం వరద సాయం

(మొదటి తరువాయి)

పలు రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందాలు.. నష్టాన్ని అంచనా వేస్తూ ఇచ్చిన నివేదిక మేరకు తక్షణసాయంగా ఈ నిధులు కేటాయించింది. కేంద్ర బృందాల నుంచి పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు హోంశాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416.80 కోట్లు మంజూరు చేసింది. అత్యధికంగా మహారాష్ట్రకు 1,492 కోట్ల వరద సాయం ప్రకటించింది.

# నేటినుంచే బతుకమ్మ సందడి

(మొదటి తరువాయి)

చేస్తారు. ఎపిలో కూడా శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా సాగుతాయి. దీంతో అమ్మవారి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. బాసర, ధర్మపురి, విజయవాడ, శ్రీశైలం ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతాయి. బుధవారం అమావస్యతో పెతరమావాస్యగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. అలాగే పెద్దలకు బియ్యం ఇవ్వడం తెలంగాణలో ఆనవాయితీ. ఇది అమావాస్యరోజు పెద్ద ఎత్తున చేపడతారు. ఇదే క్రమంలో తెలంగాణ పూల జాతర బతుకమ్మలకు కూడా ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఏటా 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతుంది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వియుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి ఆడిపాడుతారు. పూలతో ముచ్చటగా బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు. ఈ యేడు విస్తారంగా కురిసి చెరువులు కుంటలు నిండడంతో ఎక్కడ చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం చేసుకుంటారు. స్కూళ్లకు కూడా 2వ తేదీ నుంచి సెలవులు ప్రకటించారు. దీంతో ప్రజలు ముఖ్యంగా ఆడబిడ్డలు పల్లెలకు తరలి వెళతారు. దీంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొననుంది.

# బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం

(మొదటి తరువాయి)

బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడించింది. "మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు" అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్లు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

తరంగాలు Tharangalu Daily News Paper

# హైడ్రా పేదల జోలికి రావద్దు

**-వస్తే ఎర్రజెండా అండగా ఉంటుంది**
**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




**తరంగాలు ప్రతినిధి /వరంగల్:** హైడ్రా పేదల జోలికి పోవద్దని, హైడ్రా పేరుతో పేదలను భయాందోళనలకు గురిచేయడం తగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ లో గల అబ్బూస్ ఫంక్షన్ హాల్ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలని సదస్సు నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే. బాష్ మియా అధ్యక్షతనఏర్పాటు చేసిన సదస్సుకు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రా ప్రభుత్వ భూములను, చెరువులు, కుంటలను ఆక్రమించిన పెద్దల కట్టడాలను కూల్చాలని, పేద, మధ్య తరగతి వర్గాలను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. రాష్ట్రంలో చెరువులు,కుంటల వివరాలపై శ్వేత పత్రం ప్రకటించాలని, వాటిలో పరిరక్షించాల్సిన స్థలాలలో పేదల నివాసాలు ఉంటే వారికి ప్రత్యామ్నాయం చూపాలని సూచించారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు అప్పులు చేసి అన్నిరకాల అనుమతులు తీసుకుని ఇల్లు కట్టుకుంటే కూల్చడం సరికాదని, వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలకు గురవుతున్న భూములను పరిరక్షించి పేదల పరం చేసిన ఘనత సిపిఐ దని, తాము లక్షలాది మందికి ఇండ్ల స్థలాలను ఇప్పించామని అన్నారు. హైడ్రా పేరుతో అలాంటి పేదల జోలికి పోవద్దని, వరంగల్ నగరంతో సహా రాష్ట్రంలో ఎక్కడికి హైడ్రా వచ్చినా పేదలు అడ్డుకుంటారని హెచ్చరించారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా గుడిసె వాసులకు పట్టాలు ఇస్తామని మాట ఇచ్చారని, హైడ్రా పేరుతో ఆందోళన చెందుతున్న పేదలకు ప్రభుత్వం మరోసారి ప్రకటన చేసి భరోసా ఇవ్వాలని సూచించారు.రాష్ట్రంలో ఎక్కడ పేదలు ఇబ్బంది పడినా ఎర్రజెండా అండగా ఉంటుందని చెప్పారు.అలాగే చెరువులు,కుంటలు ఆక్రమించిన వారిలో ఏ పార్టీ వాళ్ళు ఉన్నారో లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. పేదల విషయములో బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని,గడిచిన పదేళ్లలో ఒక్క మంచి పనీ చేయని ఆ పార్టీల నాయకులకు మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. ఆ రెండు పార్టీలు మోసపూరిత పార్టీలని, వారి మాటలు పేదలు నమ్మవద్దని కోరారు. ఈ ఏడాదితో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని,అనేక పార్టీలు ఆవిర్భవించి కాలగర్భంలో కలిసి పోయినా పేద ప్రజల అండతో సిపిఐ నిలబడిందని అన్నారు.సిపిఐ వందేళ్ల ఆవిర్భావం సందర్భంగా జాతీయ మహాసభలను ఖమ్మంలో నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు, ఆ సందర్భంగా 5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహిస్తామని,వరంగల్ నుండి పదివేల మంది కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

**-భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడింది సిపిఐ**
**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి అన్యాక్రాంతం కాకుండా కాపాడి పేదల ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేసింది సిపిఐ పోరాటాల వల్లనే నని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ సదస్సులో ఆయన మాట్లాడుతూ 40 ఏండ్ల క్రితమే అప్పుడు సిపిఐ నాయకులు కాళిదాసు నేతృత్వంలో భూపేష్ నగర్ లో పేదలకు ఇండ్ల స్థలాలను ఇప్పించామని, నాటి నుండి ఎస్ ఆర్ నగర్, కేవిల్ మహేంద్ర నగర్, మార్కండేయ నగర్, ఆర్ఎన్ నగర్, పైడిపల్లి, బీఆర్ నగర్ తదితర కాలనీలలో వేలాది మందికి ఇండ్ల స్థలాలను ఇప్పించామని అన్నారు.అనంతరం ప్రభుత్వాలు పేదలను పట్టించుకోక పోవడంతో గడిచిన కొన్ని సంవత్సరాలుగా తిరిగి భూపోరాటాలను కొనసాగించి బొల్లికుంట, నిమ్మాయ చెరువు, పైడిపల్లి, నర్సంపేట,వర్ధన్నపేట, గీసుకొండ,నెక్కొండ తదితర ప్రాంతాల్లో ఎర్రజెండాలు పాతి పేదలకు ఇండ్ల స్థలాల కోసం పోరాడుతున్నామన్నామని చెప్పారు.కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, నాయకులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేష్, గుండె బద్రి, సంగి ఎలేందర్, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, ఆరేళ్లి రవి, ల్యాదెళ్ల శరత్, జన్ను రవి, కె. చెన్నకేశవులు, గోవర్ధనా చారి తాళ్ల పెల్లి జాన్ పాల్ చిరంజీవి అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం ఎంపీడీఓ ఆఫీసులో సమీక్ష సమావేశం

**-నిర్వహించిన ఎంపీడీఓ రాములు నాయక్**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజు ఉపాధి హామీ పనుల గుర్తింపు నిమ్మితం పంచాయతీ కార్యదర్శులకి, ఉపాధి హామీ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ రాములు నాయక్. గ్రామాలలో వచ్చే సంవత్సరం 2025-26 ఆర్థిక సంవత్సరం నందు ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడం కోసం కొత్త పనులని గుర్తించాలని ఎంపీడీఓ ఆదేశించారు. ప్రతి పనికి వచ్చే కుటుంబంకి 100 రోజులు పనులు కల్పించేలా పనులని గుర్తించి సిద్ధంగా వుండాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఎంపీడీఓ రాములు నాయక్ , ఏపీఓ బి రమేష్, ఈసీ ఎస్ శ్రీనివాస్, టీఏలు ఏ మల్లేశం, డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, డి నిర్మల,ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## మృతురాలు దుంప పూలమ్మ కుటుంబానికి 5000ల ఆర్థిక సహాయం

**-అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం (ఎం) రహీంఖాన్ పేట గ్రామములో దుంప పూలమ్మ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థికసాయం అందించారు.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య, కర్రే అయిలయ్య,కొత్త నర్సిరెడ్డి, నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్, బూడిద మహేష్, గ్రామ నాయకులు దుంప యాదగిరి, బొంగు రాములు,టి సత్తయ్య,దుంప సతీష్, దుంప బుచ్చయ్య పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## రిపోర్టర్ నర్సింహా చారిని పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ షానూర్ బాబా



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కందోజు నర్సింహా చారి ఇటీవల అనారోగ్యంతో కంటి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం రోజున ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ నర్సింహా చారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. జర్నలిస్ట్ హెల్త్ కార్డులు కార్పొరేట్ హాస్పిటల్ లో చెల్లుబాటు అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు చిమ్మని రాజు, సీనియర్ జర్నలిస్ట్ లు పుట్ట హనుమంత్, పసుపునుటి ప్రభాకర్, డంగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయండి

**-టీపీసీసీ గీతా సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్..**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురం ఎస్ఆర్ స్కూల్ మైదానంలో అక్టోబర్ 2 బుధవారం రోజున సాయంత్రం 5 గంటలకు నేను సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 6 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్,టీపీసీసీ గీతా సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. గోపాలపురంలోని అన్ని కాలనీల మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వెంకట రమేష్ గౌడ్ కోరారు.

## బతుకమ్మ ముందస్తు వేడుకలు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం బతుకమ్మ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు.మంగళవారం రోజున స్కూల్ యూనిఫామ్ తో పాఠశాలకు వచ్చే విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులను ధరించి,రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలకు రావడం జరిగింది. బతుకమ్మలను మధ్య ఉంచి విద్యార్థులు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అని గొంతు ఎత్తి ఒకరు పాడగా, మిగతావారు ఆ పాటను అనుసరించి పాడారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా భగవంతుడిని పువ్వులతో పూజిస్తారని కానీ పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ అన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ బతుకమ్మ వేడుకలలో రోజుకు ఒక పేరుతో బతుకమ్మలను పేరుస్తారన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలోని వీధుల గుండా కోలాటాలు వేస్తూ బతుకమ్మలతో ర్యాలీ తీయడం ఎంతగానో ఆకట్టుకున్నది.చివరగా రావణాసురుని ప్రతిమను ఏర్పాటు చేసి దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్,గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందే ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

**-కొరటికల్ లోని జీపీఉపా విద్యార్థులు మరియు మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం విద్యార్థులు**






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మరియు మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం విద్యార్థులు మంగళవారం రోజున రేపటి(బుధవారం)నుండి జరిగే ఎంగిలి పూలబతుకమ్మ పర్వదినం సందర్భంగా విద్యార్థులు బతుకమ్మను పేర్చుకొని డప్పు చప్పుళ్లతో స్వాగతించి పాటలతో ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న ,ఉపాధ్యాయులు అనురాధ విద్యార్థులు మరియు సరస్వతీ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోధికుల దినోత్సవం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రములో అంతర్జాతీయ వయోధికుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో విశిష్ట సేవలు అందించిన మురారి శెట్టి నర్సయ్య, రంగ శివ లింగయ్య, నాతి లక్ష్మయ్య, ఎలిమేటి రామస్వామిలను మండల వయోధికుల సంఘం అధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ ప్రతి కంఠం పూర్ణ చందర్ రాజు మంగళవారం రోజు ఘనంగా సన్మానించారు. వారు వారి సేవలను కొనియాడారు. ఎనభై సంవత్సరాలు దాటిన పెద్దలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెట్ట యాదగిరి, పరకాల నరసయ్య, మాద నరసయ్య, ఎలగందుల మల్లయ్య, పెంట శంకరయ్య, వంగరి బుచ్చి రాములు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో గురువారం నుంచి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో విజయదశమి వేడుకలలో భాగంగా పట్టణ ఆరాధ్య దైవం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో, దేవి నవరాత్రులు సందర్భంగా తేది 03.10.2024 గురువారం రోజున సాయంత్రం 07:00 గం.లకు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన శరన్నవరాత్రులు మహోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభించడం జరుగుతుంది. కావున భక్తులు, అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, సమయానికి హాజరై అమ్మ వారిని దర్శించుకొని అమ్మ వారి సేవకు పాత్రులు కాగలరని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహం దాత ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కనకదుర్గ ఆటోమొబైల్ షాప్ యాజమానురాలు ఆంబోజు రజిత-శ్రీనివాస్ దంపతులు. వారికి శ్రీ రామలింగేశ్వర దేవాలయం చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్ విగ్రహం అంధచేసినందుకు ఆలయకమీటి తరపున ధన్యవాదాలు తెలిపారు.

# పొద్దుటూరు భీమలింగం రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

### -సిపిఎం డిమాండ్

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామ శాఖ 12 వ మహాసభలలో పొద్దుటూరు గ్రామం నుండి భీమ లింగం కత్వ వరకు అధ్వానంగా మారి రైతులకు తీవ్రంగా ఇబ్బంది కలిగిస్తున్న మట్టి రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి రైతులు ఇబ్బంది పడకుండా తమ పంట పొలాల నుంచి తీసుకొచ్చే దాన్యాన్ని మార్కెట్లోకి సేకరించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా సభ్యులు మద్దెలరాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు. పొద్దుటూరు గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామ శాఖ12 వ మహాసభ ఏలే కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ పొద్దుటూరు గ్రామం మీదుగా భీమ లింగం కత్వ వరకు ఉన్న మట్టి రోడ్డుపై అనేక మంది రైతులు నిత్యం వ్యవసాయ పనుల



నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నారని ఈ రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడి రైతుల రాకపోకల విషయంలో తాము పండించిన పంటలను ట్రాక్టర్ల ద్వారా మార్కెట్లలోకి తీసుకొస్తున్న సందర్భంలో గుంతలు పడిన రోడ్డుపై ప్రయాణం చేయకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పొద్దుటూరు నుండి లింగరాజు పల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు మూడు కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు.పొద్దుటూరు వరకట్పల్లి గ్రామాల మధ్యన మూసి వంతెనపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి వర్షాకాలంలో రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని గ్రామంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చెందారు గ్రామ మార్కెట్ స్థలం కోసం రైతులందరూ విరాళాలు సేకరించి చదును చేసిన ప్రభుత్వ భూమిని ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని మార్కెట్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,తుర్కపల్లి సురేందర్ పాల్గొని మాట్లాడగా మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,శాఖ కార్యదర్శి పలుసం లింగం, నాయకులు గోలనుకొండోజు స్వామి,పెద్ద బోయిన కాంతయ్య,బత్తుల నరసింహ,బొడ్డు శంకర్, బత్తుల పురుషోత్తం, పెద్దబోయిన భీమరాజు, కోరబోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలి

### -సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** రైతులకు పెట్టుబడి సాయం అందించడానికి,ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ప్రతి ఎకరానికి 7500/పెట్టుబడి సాయం రైతు భరోసా పథకం ద్వారా అందిస్తామని ఇచ్చిన హామికీ కట్టుబడి వెంటనే రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేసి పెట్టుబడి సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో చెరుకు మల్లేష్ అధ్యక్షతన సిపిఎం పట్టణ 6వ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రధాన రహదారి నుండి సబ్ మార్కెట్ యార్డ్ వరకు డబల్ రోడ్డు వెంటనే



నిర్మించాలని, అండర్ డ్రైనేజీని నిర్మించాలనీ ఆయన అన్నారు. వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ పట్టణ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆత్మకూర్ పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శిగా రాచమల్ల సత్తయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో జరిగిన మహాసభలో సిపిఎం పార్టీ ఆత్మకూరు(ఎం)పట్టణ శాఖ నూతన కార్యదర్శిగా రాచమల్ల సత్తయ్య ఏకగ్రీయంగా ఎన్నుకోవడం జరిగింది. సహాయ కార్యదర్శిగా కందడి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులుగా రచ్చ బిక్షపతి, రాగటి ఆదినారాయణ, రచ్చ రమేష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన రాచమల్ల సత్తయ్య మాట్లాడుతూ పట్టణంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి, పట్టణ అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్,పార్టీ మండల నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ అనుమతుల లింగయ్య మృతి సిపిఎం ఉద్యమానికి తీరని లోటు

### -సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** సీపీఎం నాయకులు,కామ్రేడ్ అనుమతుల లింగయ్య మృతి ఈ ప్రాంత సీపీఎం ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. మంగళవారం అత్మకురు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన సీపీఎం నాయకులు అనుమతుల లింగయ్య అకాల మృతికి సిపిఎం గ్రామ మండల కమిటీల ఆధ్వర్యంలో కామ్రేడ్ లింగయ్య పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించినారు. ఈ సందర్భంగా వేముల భిక్షం పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ లింగయ్య కూరెళ్ళ గ్రామంలో సీపీఎం పార్టీ నిర్మాణంలో కీలకంగా పనిచేసినారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలలో, సమ్మెళల్లో పాల్గొని ముందు పీఠాన ఉండి కూలి రేట్లు పెంపు ఉద్యమంలో ముందుండి పని చేశారని అన్నారు. ఎర్ర జెండా సీపీఎం నాయకత్వంలో కార్యకర్తగా పని చేసిన వ్యక్తి లింగయ్య అని వేముల భిక్షం తెలియజేశారు. వారి మృతి సిపిఎంకు, వ్యవసాయ కార్మిక సంఘానికి తీరని లోటని వారి అకాల మృతికి సీపీఎం గ్రామ మండల కమిటీ తరఫున సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్దన్,గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యదయ్యా, బాషబోయిన రాములు,మరిపల్లి మల్లయ్య,బాషబోయిన ఐలయ్య, బండ బిరయ్యా, భాషబోయిన బుగ్గయ్యా,మారుపాక వెంకటేష్, బండ సోమయ్య,బి సత్య నారాయణ, బి పాపయ్యా, వనం అంజయ్య,జింకల భిక్షం, జక్కుల చంద్రయ్య,ఎం యదయ్యా, కురేల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం మల్లేష్ కి భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డు ప్రధానం

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు , ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ గ్రహీత గుర్రం మల్లేష్ కి హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్ బొగ్గుల కుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆసియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ , స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ , పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో , స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ లయన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ ని అందుకున్నారు. అవార్డుకు సంబంధించిన సర్టిఫికెట్ మరియు మెడల్ ని అందజేశారు . ఈ సందర్భంగా గుర్రం మల్లేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలు






అందిస్తూ ఇంకో వైపు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ లో జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అండదండలతో జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నాని అన్నారు . ఈ అవార్డ్ రావడంతో నాకు ఇంకా ఎక్కువ బాధ్యత పెరిగిందని అన్నారు. నేను చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి నాకు అవార్డును అందించిన డాక్టర్ ఆకుల రమేష్ కి ధన్యవాదములు తెలిపారు. అవార్డ్ రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు .అవార్డు అందుకున్న గుర్రం మల్లేష్ కి శుభాకాంక్షలు తెలియజేసిన టీజేయూ ఆత్మకూరు(ఎం) మండల కమిటీ గౌరవ అధ్యక్షులు నోముల రవిందర్ రెడ్డి, అధ్యక్షులు గడ్డం నాగరాజు, ఉపాధ్యక్షుడు షేక్ అజీజ్,టీజేయూ జిల్లా మరియు మండల మహిళ ప్రతినిధులు కంది చంద్రకళా రెడ్డి, దంతూరి సుమలత, సభ్యులు పోన్నగాని సత్తిష్, గుర్రం సురేష్,ముఖ్య సలహాదారు గుర్రాల నాగరాజు తదితర సభ్యులు తెలిపిన వారిలో ఉన్నారు.

## తెలంగాణ గౌడ సంఘం కాజిపేట మండల అధ్యక్షుడిగా నర్మెట వేణుగోపాల్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** తెలంగాణ గౌడ సంఘం కాజిపేట మండల అధ్యక్షులుగా నర్మెట వేణుగోపాల్ గౌడ్ ను నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.మంగళవారం వేణుగోపాల్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో ఉన్నటువంటి గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి సేవలను గుర్తించి తెలంగాణ గౌడ సంఘం కాజిపేట మండల అధ్యక్షులుగా నర్మెట వేణుగోపాల్ గౌడ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి,తెలంగాణ గౌడ సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు,సంక్షేమం కోసం,గౌడులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తానని అన్నారు.నాపై నమ్మకం తో నియమించినందుకు గాను రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగోని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బయ్యాగోని కుమారస్వామి గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, జనగాం రమేష్ గౌడ్, హరీష్ గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందచేత

### -సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బిఎల్ నారాయణ

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ లోని చిన్న పిల్లలకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు , మండల గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్ బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయులకి , విద్యార్థులకు బతుకమ్మ , దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు .



దేవతామూర్తుల వేషధారణలో ఉన్న పిల్లలందరిని సన్మానించి బహుమతులు అందజేశారు . బ్రిలియంట్ స్కూల్లో పిల్లలను స్వంత బిడ్డల్ల చూసుకుంటూ చదువు నేర్పుతున్న గురువులను అభినందించారు . పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న బ్రిలియంట్ స్కూల్ మన మండల కేంద్రంలో ఉండడం చాలా సంతోషం అని అన్నారు . బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ పావని కొటేశ్వరి మాట్లాడుతూ మా బ్రిలియంట్ స్కూల్ పిల్లలను ఎంతో ఆప్యాయంగా సన్మానించి బహుమతులు అందజేసిన డాక్టర్ బి ఎల్ నారాయణ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# కులగణన చేసి పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలి

-ఇవ్వకుంటే యుద్ధమే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం

-పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

భువనగిరి పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో కులగనన చేసి సానిక సంస్థలు పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం ముఖ్య నాయకులుగా సామాజికవేత బట్టు రామచంద్రయ్య బీసీ సంఘం జిల్లా నాయకులు గుండెబోయిన సురేష్, పాల్గొన్నారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం కులగణన చేసి స్థానిక సంస్థల్లో పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామన్నారు అలాగే కామారెడ్డి డిక్లరేషన్ హామీను అమలు చేయాలి లేకుంటే యుద్ధమే ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు.60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే ఎంపీలుమీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు అయితే గిట్ల ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70%అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు, తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ లీడర్లను బట్టలు ఇప్పించి ఉడికించి కొట్టింది మరువకురి మల్లాది రిపీట్ కావొద్దు అంటే బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి,స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి,చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా నాయకులు గుండెబోయిన సురేష్, సామాజికవేత బట్టు రామచంద్రయ్య,బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెం మధు,చిన్నం సాగర్, ఎలేష్, యశ్వంత్ గౌడ్,దిరావత్ అఖిల్ నాయక్, మల్లికార్జున్ నాగరాజు,పవన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## తన స్వగ్రామంలో బాధితకుటుంబాన్ని పరామర్శించిన వేం నరేందర్ రెడ్డి



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు మాజీ మహబూబాబాద్ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి తన స్వగ్రామమైన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై అకాల మరణం చెందిన కెంచ రాజమణి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రాజమణి భర్త కెంచ మొగిలి వేం నరేందర్ రెడ్డిని చూసి బోరున విలపించగా వేం నరేందర్ రెడ్డి వారిని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అలాగే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రాజమణి అకాల మరణం కలచివేసిందని వారి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.అలాగే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,వద్దిరాజు కిషన్,పిసిసి సభ్యులు దస్రు నాయక్,సీనియర్ నాయకులు బండారు దయాకర్,బండారు వెంకన్న,కదిరే సురేందర్,గంధసిరి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన డాక్టర్ జ్యోతి




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి వారి తండ్రి దాసరి నందం జ్ఞాపకార్థంగా మండలంలోని 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సూపర్ వైజర్స్ కి,ఏ ఎన్ ఎం లకి నర్సులకు ఆశా కార్యకర్తలకి ఆయామ్మలకి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ వలిగొండ వర్కట్ పల్లి వేముల కొండ వెల్వర్తి గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ హోదాలో పని చేస్తున్న వైద్య సిబ్బందికి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలకు మా నాన్న స్వర్గీయ దాసరి నందం జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నా వంతుగా ఈ బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నానని అన్నారు.అందరికి బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడపడుచులకు ఎంగిలి పూల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

-యువజన కాంగ్రెస్ నాయకులు ముద్దసాని వెంకటేష్ గౌడ్

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో మండల యువజన కాంగ్రెసు పార్టీ నాయకులు ముద్ధసాని వెంకటేష్ గౌడ్ తెలంగాణ ఆడపడుచులకు ఎంగిలి పూల బతుకమ్మ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా పూల పండుగ, బతుకమ్మ కి ప్రత్యేక గుర్తింపు, బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకుంటూ తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా గౌరవిస్తుందని ఆడబిడ్డలంతా ఆటా పాటలతో కోలాట చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ సంబురాలతో తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక పండుగ శోభ సంతరించు కొనున్నదని తెలిపారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.

-డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ & కే యూ జెఏసి నాయకులు మంద విక్రమ్



**తరంగాలు /ప్రతినిధి,కేసముద్రం:**

నిర్లక్ష్యానికి గురవుతున్న విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని,రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఎనమిది వేల కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ కుమార్, కేయూ జేఏసీ నాయకులు మంద విక్రమ్ కోరారు. మంగళవారం కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామంలో వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డీ ఎస్ ఏ సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్,కేయూ జేఏసీ నాయకులు మంద విక్రమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని,గత ప్రభుత్వంలో విడుదల చేయకుండా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ల బకాయిలతో కలుపుకుని ఇప్పటి వరకు దాదాపు ఎనమిది వేల కోట్ల పైచిలుకు బకాయిలు విడుదల కాకుండా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పై చదువులకు వెళ్లే విద్యార్థుల పట్ల ఆయా కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తు,ఫీజు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. స్కాలర్షిప్పు, ఫీజు రీఎంబర్స్మెంట్లు రాకున్నా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు ఉన్న కూడ విద్యార్థులను ఆయా కళాశాలల యజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూన్నరని, స్కాలర్షిప్పు ఫీజు రియంబర్స్మెంట్ లపై ఆధారపడి చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ కావడం వలన వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా,విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు అభినయ్, షకీల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.80 కోట్ల విలువ చేసే గంజాయి దాహనం

-ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**



1120 కేజీల గంజాయి ఖమ్మం జి ల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీషన్ల పరిధిలో 72 కేసుల్లో పట్టుకున్న 1120 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం దాహనం చేశారు.ప్రభుత్వ అనుమతి కలిగిన ఏ డబ్ల్యు ఎస్ కన్సల్టింగ్ లిమిటేడ్ గోపాలపేట తల్లాడ మండలంలో దాహనం చేశారు.ఖమ్మం,1,2,నేల కొండపల్లి, వైరా,మధిర,సత్తుపత్తి అబ్కారీ స్టేషన్ పరిధిలో 72 కేసుల్లో పట్టుబ డిన గంజాయిని దగ్ధం చేశారు.గంజాయి దగ్ధం కార్యక్రమంలో అసిస్టేంట్ కమిషనర్ గణేష్, ఏఈఎస్ వేణుగోపాల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ల సీఐలు పాల్గన్నారు.ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 40 కేసుల్లో 484 కేజీల గంజాయి,ఖమ్మం 2 స్టేషన్‌లో 15 కేసుల్లో 170 కేజీలు,నేటలకొండపల్లి స్టేషన్‌లో ఒక కేసులో 140 కేజీలు,వైరా స్టేషన్‌లో ఆరు కేసుల్లో 90 కేజీలు,మధిర స్టేషన్ పరిధి లో 9 కేసుల్లో 224 కేజీలు, సత్తుపల్లిలో ఒక కేసులో 10 కేజీల గంజాయిని ఎక్సైజ్ తీసుకొని డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో గంజాయిని దాగ్ధం చేశారు.

## వర్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని మైనార్టీల విజ్ఞప్తి

-మొహమ్మద్ గౌస్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ వర్ఫ్ బోర్డు ఆస్తులు కొందరి చేతుల్లో చిక్కుకుని, వారు ఆయా రాజకీయ పార్టీలలోకి మారుతూ, ఆ ఆస్తులను స్వంత ఆస్తుల్లా అనుభవిస్తున్నారని నియోజకవర్గ మైనార్టీ ప్రజలు వాదిస్తున్నారు. ఎప్పుడైతే అధికారంలో ఉన్న పార్టీ ఉంటుందో, ఆ పార్టీకి వెళ్లి వర్ఫ్ బోర్డు ఆస్తులను స్వేచ్ఛగా వాడుకుంటూ, ఏ మైనార్టీ వర్గానికి సహాయం అందించకుండా రాజుల్లా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు.టిఆర్ఎస్, టిడిపి, బిఆర్ఎస్ ప్రభుత్వం అయినా సంబంధం లేకుండా అధికారంలో ఉన్న ప్రతి పార్టీలోకి మారుతూ, ఆస్తులను తమ సొంతం చేసుకున్నారని మైనార్టీల ఆవేదన. ఈ పరిస్థితి వల్ల బీద మైనార్టీలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు అభిప్రాయపడుతున్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా వర్క్ బోర్డు ఆస్తులపై అప్రమత్తం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ ఎంపీ సాబ్ రఘురామ రెడ్డి మరియు మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తు లక్ష్మారెడ్డిలకు విజ్ఞప్తి చేశారు.మహమ్మద్ గౌస్, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ వర్క్ బోర్డు చైర్మన్ అద్మతుల్లా గారిని సంప్రదించి, ఇక్కడి కమిటీలను మార్చి కొత్త కమిటీలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎంఇఓ గా అదనపు భాధ్యతలు చేపట్టిన గెజిటేడ్ హెడ్మాస్టర్ మహాదేవ రెడ్డిని సన్మానించిన పూర్వ విద్యార్థులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల విద్యాధికారిగా ఇటీవల అదనపు బాధ్యతలు చేపట్టిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే మహాదేవ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన 2002-03 సంవత్సరంలో పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు . ఈ కార్యక్రమంలో తవిటి హరిబాబు , గట్టు శేఖర్ ,పోతగాని శ్రీనివాస్ , తవిటి సంతోష, పంజాల వరలక్ష్మి, తవిటి రాజు, ఎండి శానూర్, మల్లం సతీష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు దసరా శుభాకాంక్షలు

### -రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బతుకమ్మ (పూల పండుగ) పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆడబిడ్డలందరూ వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఒక చోట గుమిగూడి ఆనందోత్సవాల మధ్య ఆడుతూ పాడుతూ తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకునే పండుగ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంతంలో అనాదిగా జరుపుకుంటున్న ఈ పండుగకు కేసీఆర్ నాయకత్వాన ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపు వచ్చిందని ఎంపీ వద్దిరాజు వివరించారు.బతుకమ్మ పండుగ సందర్భంగా కేసీఆర్ పాలనలో పేదింటి ఆడబిడ్డలకు చీరలు బహుమతిగా అందజేసి గౌరవించడం జరిగిందని గుర్తు చేశారు.భక్తి ప్రపత్తులతో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవలసిందిగా ఆడబిడ్డలను ఎంపీ రవిచంద్ర కోరారు.

## గ్రామపంచాయతీ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం







**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం ఎంపీడీఓ జితేందర్ రెడ్డి అధ్యకతన నిర్వహించడం జరిగింది.మంచినీటి సరఫరాలో సింగిల్ ఫేస్,థర్డ్ ఫేస్ ఎలక్ట్రికల్ గురించి మొదటి రోజు శిక్షణ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఈ కరుణాకర్,డి.ఈ ప్రశాంత్ కుమార్,ఏ.ఈ మహేష్,ఎంపివో కేదారీశ్వర్,శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖను అగౌరవ పర్చిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి

### -లింగంగౌడ్ డిమాండ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖను బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం అసభ్యకరంగా సమాజం తలదించుకునేలా ట్రోల్ చేయడం పట్ల యావత్ బీసీ సమాజమంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడానికి కొండా సురేఖ వెళ్లినప్పుడు మెదక్ ఎంపీ రఘునాథన్ బహుకరించిన నూలుమాలను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ పైశాచికానందం పొందిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. మంత్రి కొండ సురేఖకు జరిగిన అవమానం యావత్ బీసీ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని అన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి






**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**
**-అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు పైలెట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ**
**-అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన యూ.డి.ఏ. ఏర్పాటు ప్రతిపాదనలు సమర్పించాలి**
**-ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి**
**-సజావుగా ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధ వంతంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో,మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో సమీక్షలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా.పి. శ్రీజ,డి.మధుసూదన్ నాయక్,ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలుపై తదితర అంశాలను ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించి, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 గ్రామ పంచాయతీలు లేదా 1 గ్రామ పంచాయతీ, 1 డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని అన్నారు.అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని,అక్టోబర్ 8న సాయంత్రం నాటికి పైలెట్ మోడ్ లో వివరాలతో నివేదిక అందించాలని అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందని అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని,డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులు కేటాయిస్తామని అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలని అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డులో జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, అవ్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని,ఇప్పటికీ దరఖాస్తుల పరిష్కారం చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులకు సంబంధించి అర్హులను మాత్రమే ఆమోదించాలని అన్నారు. జిహెచ్ఎంసి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దసరా కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ఇంఛార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్ గా కమిటీ ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యంగా మార్చి జనవరి మాసం నుంచి సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్న మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దని అన్నారు.అక్టోబర్ 3 నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాలను పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని, దీనికోసం అర్బన్ ప్రాంతాల్లో ఆర్.డి.ఓ, రూరల్ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయిని గుర్తించి వారి పర్యవేక్షణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివరాలు సేకరణ పూర్తి కావాలని,దీనికి అనుగుణంగా గ్రామాలు,పట్టణ వార్డు లోని కుటుంబాల సంఖ్య ఆధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలనీ సీఎస్ కలెక్టర్ కు సూచించారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబం వివరాలు సేకరించి వివరాల నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని,ఆదాయ పరిమితి తో సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ,నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీరూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు.అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఏరియాలను కలుప వద్దని అన్నారు.ఎల్.ఆర్.ఎస్.పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని,దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్.డి.ఆర్.ఎఫ్. మార్గదర్శకాల ప్రకారం మరమ్మత్తుకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలు,కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని,ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు,అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు,ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు,త్రాగునీటి పైప్ లైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు.సన్న వడ్ల కొనుగోలుకు క్వింటాల్ కు 500 రూపాయలు అధికంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సన్న ధాన్యం,లావు ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.అక్టోబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌళిక వసతులను కల్పించాలని అన్నారు. సన్న వడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలను తూ.చ.తప్పకుండా పాటించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కోసం ఖమ్మం జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, అసెంబ్లీ నియోజకవర్గంలో కేటాయించిన బృందాలకు అవసరమైన అవగాహనను వెంటనే అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఇళ్ల లక్ష్యాలను కేటాయించి ఉదయం,సాయంత్రం వారి పనితీరు పర్యవేక్షించాలని, ఇంటింటికి తిరిగి ఆఫ్ లైన్ లో పూర్తి వివరాలు సేకరించి సర్వే చేపట్టాలని,దీనికి తగిన విధంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి,జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత,ఆర్డీవోలు గణేష్, రాజేందర్, మునిసిపల్ కమిషనర్లు రవిబాబు, వేణు, అహ్మద్ షఫీఉల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ భాగస్వాముల్యు కావాలి.

### -ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆహ్వానం

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ తేదీ 02-10-24 బుధవారం ఉదయం 7:30 నిమిషాలకు మన జాతి పిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం నందు జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. కావున మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా వారి వారి మండలాలలో మరియు వారి గ్రామాలలో గల ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల వారు రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు.. అలాగే మిర్యాలగూడ పట్టణంలోని , ఏరియా ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్ మరియు డాక్టర్స్ కాలనీలలో నిర్వహించబోయే స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల వారు రాజకీయ నాయకులు, ప్రజలు అందరూ కలిసి పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా ప్రతిఒక్కరిని ఆహ్వానిస్తున్నాము.



ఇట్లు
బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్
మిర్యాలగూడ శాసనసభ్యులు

# వయో వృద్ధులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-వృద్ధులతో యూత్ ఎల్లప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా ఉండాలి**
**-జిల్లా ఆసుపత్రిలో వయో వృద్ధులకు ప్రత్యేక విభాగం ఏర్పాటుకు చర్యలు**
**-కలెక్టరేట్ లో వృద్ధుల సహాయార్థం అవసరమైన చర్యలు**
**-సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి**
**-అంతర్జాతీయ వయోవృద్ధుల, అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** వయోవృద్దులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలని,యువత తమ ఇంట్లో ఉన్న వృద్ధులతో,పెద్దవాళ్లతో ఎల్లప్పుడూ మాట్లాడుతూ, వారి అనుభవాలను నేర్చుకోవాలని, నేటి సమాజం ఈ స్థాయికి చేరుకునేందుకు దోహదపడిన వారికి యువత ఎల్లప్పుడూ కృతజ్ఞతాపూర్వకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం స్థానిక టి.టి.డి.సి.సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ,ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం,జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...ప్రస్తుతం సమాజం కొంత నిలబడిందంటే దానికి కారణం నేటి వృద్దులు,గత 40, 50 సంవత్సరాలుగా చేసిన కృషి,వేసిన పునాది కారణమని అన్నారు.నేడు దేశం ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి ఈ స్థాయికి చేరుకోవడంలో భాగస్వామ్యం వహించిన వయో వృద్దులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వయో వృద్దులతో నేటి యువత సమయం గడపాలని,మన తాత,అమ్మమ్మ,నానమ్మలతో గడిపే సమయం వల్ల మనకు మంచి పరిజ్ఞానం,జీవిత అనుభవాలు వస్తాయని,వృద్దులకు సైతం మనం గడిపే సమయం చాలా ఉత్సాహం,సంతోషం కల్గిస్తాయని అన్నారు.వయో వృద్దులకు ఉన్న అనుభవాలను యువతరానికి అందించాలని కలెక్టర్ కోరారు.కుటుంబ బంధాలను బలోపేతం చేయడానికి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నామని,జిల్లాలోని ప్రతి పాఠశాల,కళాశాలలో వారానికి ఒక రోజు రెస్పెక్ట్ ఫర్ ఎల్డర్స్ రోజుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వయో వృద్దులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక డాక్టర్లు,విభాగం కన్సల్టేషన్ సమయం ఏర్పాటు చేయబోతున్నామని,మరో 2 వారాలలో ప్రారంభిస్తామని అన్నారు.జిల్లా కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా అటెండర్,వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.సీనియర్ సిటిజన్స్,తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలని కలెక్టర్ అన్నారు.రాబోయే వారం దీనిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.సీనియర్ సిటిజన్స్ చట్టం విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను ఎప్పటికప్పుడు సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి మాట్లాడుతూ,గతంలో ఆడపిల్లలు విద్యకు దూరంగా ఉండేవారని,నేటి సమాజంలో మహిళలు పీజి,డాక్టరేట్ వంటి ఉన్నత స్థాయి చదువులు చదువుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,ఈ మార్పుకు కారణమైన మన పెద్దలకు, వృద్దులకు ధన్యవాదాలు తెలపాలని అన్నారు. నేటి బాలికలు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులకు సంయుక్తంగా అవగాహన కల్పిస్తామని,సీనియర్ సిటిజన్ కేసులు వచ్చినపుడు ఎలా డీల్ చేయాలి,ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సరం లోపు కనీసం 50 మంది వృద్దులకు ఉపయోగంగా,ఆహ్లాదంగా ఉండే విధంగా ఓల్డేజ్ హోం నిర్మిస్తామని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై,సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ 10 మందిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్ రెడ్డి,జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వి. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, వయోవృద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికకైనా విద్యార్థినిలు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల , విద్యార్థులను ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు,పి ఈ టి అనిత అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎంపికలో విజయం సాధించినవిద్యార్థులు జి.నందిని, అద్వైత, జి.వంశికా,కె.శ్రీవాణి, హెచ్.వర్షిణి,పి.జ్యోతి ఈ విద్యార్థులు సెప్టెంబర్ 29న చాగల్లో జరిగిన జిల్లా స్థాయి ఎంపికలో విజయం సాధించి, అక్టోబర్ 3 నుండి 5 వరకు సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్లో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశానికి హాజరుకానున్నారు.వీరి విజయానికి అభినందనలు తెలియజేస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాము.

## గిరిజన తండాలలో వెలుగులు నింపిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో లో వోల్టేజ్ తక్కువగా ఉండడం, పాత తీగల తో తరచు ట్రిప్ అవడం అదే విదంగా షార్ట్ సర్క్యూట్ తో కొన్ని నెలల క్రితం గడ్డి వాము మంటలతో దగ్ధం అవడం ఇలాంటి అవంచనియ సంఘటనలను గమనించి ఎమ్మెల్యే నూతన ట్రాన్స్ పారం ఇప్పించి మరియు తండా మొత్తం కొత్త తీగలను లాగించి కరెంట్ కొరత లేకుండా మంగళవారం సిద్దు యువసేన ఆధ్వర్యంలో ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జి పి కార్యదర్శి హరిత రెడ్డి మరియు విద్యుత్ అధికారులు లైన్ మెన్ మహేందర్ మరియు మేష్య నాయక్ పాల్గొన్నారు. అదే విదంగా ఫీల్డ్ అసిస్టెంట్ ధనవత్ మోహన్ నాయక్ మరియు డీలర్ ధనవత్ చిట్టీ నాయక్ పాల్గొన్నారు. తదనంతరం వారితో పాటు గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో ఆడపడుచులందరూ పూలనే దేవత( బతుకమ్మ)గా అలంకరించి ఆడుతూ,పాడుతూ సంతోషంగా జరుపుకునే బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేసేలా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పాఠశాలకు వచ్చి, బతుకమ్మలను స్వయంగా పేర్చి ఆ తదుపరి ఉత్సాహంగా ఆటాపాటలతో , కోలాటాలతో చూడముచ్చటగా జరుపుకున్నారు. దసరా సెలవుల ముందురోజు పండుగ వాతావరణాన్ని తలపించేలా జరుపుకున్న ఈ వేడుక కంటే ముందు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సట్ల రంగయ్య మరియు మద్ది మాధవ్ ల సహకారంతో విద్యార్థులందరికీ రుచికరమైన భోజన ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలూ జ్యోతి, ఉపాధ్యాయులు గోలి శ్రీనివాసరెడ్డి, ఇల్లెందుల నరేందర్, రుద్రపాటి రాజయ్య, దామెరుప్పుల దయాకర్, బలరాం, ఎల్పుకొండ మధుకర్ మరియు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## సిఎంఆర్ అక్రమాలపై విచారణకు ఆదేశం

**-ప్రజాధనం ధుర్వినియోగం చేస్తే ఎవరినీ వదిలిపెట్టం**
**-రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారా రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ కోసం రైస్ మిల్లర్లకు అప్పగిస్తే ఆ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా ఎగవేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఏ ఏ సంవత్సరం నుంచి ఎంత మంది రైస్ మిల్లర్ల నుంచి ఎంత సిఎంఆర్ రావాల్సి ఉందని కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ మొత్తం అక్రమాలపై మిల్లర్లు, అధికారుల పాత్రపై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

**-ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి**
**-రెండు పడక గదులు పంపిణీ చేయాలి**
**-కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**
**-వీడియో కాన్ఫరెన్సో రెవెన్యూ, హౌసింగ్, సమాచార -శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**





**తరంగాలు/భద్రాద్రి/ప్రతినిధి/** ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి లిఅదనపు కలెక్టర్లు రెవెన్యూ వేణుగోపాల్, స్థానిక సంస్థలు విద్యాచందన,లతో కలిసి లికలెక్టర్ జితేష్ వి. పాటిల్ లిలి హాజరయ్యారు.ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం కుటుంబ వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి 100% కుటుంబ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, దానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు జారీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, అర్హులైన పేదలకు మాత్రమే లబ్ధి చేకూరిలా జాబితా రూపొందించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో సన్న మరియు దొడ్డు ధాన్యం వేరువేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరులో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశం లో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలి...

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు మంగళవారం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యం గురించి హాస్పటల్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్కల జనాభా రోజురోజుకు పెరుగుతూ వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నటువంటి పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా నర్సుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా పోస్టులు వెంటనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మహాత్మ గాంధీ 155వ, జయంతి

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ఆర్ కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రంజిత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాత్మ గాంధీ 155 వ జయంతి మరియు సంగీత దినోత్సవం కార్యక్రమానికి విశిష్ట అతిధిగా డాక్టర్ మూసా అలీఖాన్ మిర్యాలగూడ కు ఆహ్వానం సంగీత నాట్య వాయిద్య కళా కారుల సమ్మేళనం ఎన్టీఆర్ ఆడిటోరియమ్ తెలుగు విశ్వ విద్యాలయం లో జరుగుతున్న కార్యక్రమానికి హరోయిన్ ఫైజా జాన్ సినినటి సుందరి మరియు విజయ చిత్ర ఎడిటర్ విజయ్ కుమార్ తో పాటు సినీ కళాకారులూ ఎంతోమంది పాల్గొంటున్నారు!డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ .నన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు సినిమా పిఆర్ ఓ లకు నాతోటి కళాకారులకు గాయనీ గాయకుల కు పుర ప్రముఖులకు సాహితీ ప్రియులకు సామాజిక మాధ్యమాల్లో నన్ను ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తున్న వారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు

# తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు దసరా కానుక

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**
**-రూ. 17,043 కు పెరిగిన పామాయిల్ గెలల ధర**






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

పామాయిల్ రైతులకు అధిక ధరలను అందించి,రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్ధేశ్యంతో, ముడిపామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొనేవిధంగా చర్యలను తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కి కోరిన విషయం తెలిసిందే.ఇందుకనుగుణంగా,కేంద్రప్రభుత్వం ఇటీవల ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.దీనివలన ముడిపామాయిల్ గెలల ధర రూ.14,392 నుండి అమాంతం రూ.2651 పెరిగి ప్రస్తుతం రూ.17,043 చేరుకుంది.పెరిగిన ధరలు ఈ నెల నుంచే అమలులోకి రానున్నాయి. దీనివలన రైతులకు ఈ నెలలో అదనంగా రూ.12 కోట్లు లబ్ధి చేకూరనుంది.గతంలో ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గి రైతులు నిరాశ పడడమే కాకుండా, కొత్తగా ఆయిల్ పామ్ వైపు సాగు వేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపించిందని మంత్రి పేర్కొన్నారు.ఇది దృష్టిలో ఉంచుకుని, ఇటీవల మన రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు శివరాజ్ సింగ్ చౌహన్ కి ఈ విషయంపై మంత్రి తుమ్మలతో పాటు ఆయిల్ పామ్ రైతులు కూడా ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మంత్రి చొరవతో సెప్టెంబర్ 13 న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ప్రస్తుతం రాష్ట్రంలో 44,444 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుండి సాలీన 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం జరుగుతుంది.. ఈ ధరల పెరుగుదల వలన 9,366 మంది ఆయిల్ పామ్ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.పామ్ ఆయిల్ దిగుమతిపై భారత ప్రభుత్వానికి సంవత్సరానికి 80 వేల కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం ఖర్చవుతుందని,దిగుమతి సుంకాలు విధించడం వలన దేశంలోని పామ్ ఆయిల్ రైతులు,ముఖ్యంగా తెలంగాణ పామ్ ఆయిల్ రైతులు ప్రయోజనం పొందుతారని,అంతేకాకుండా గెలల ధరల పెరుగుదల వలన నూతనంగా రైతులు పామ్ ఆయిల్ వైపు మొగ్గు చూపే అవకాశం ఏర్పడనుందని మంత్రివర్యులు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం (31) జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు (14) కంపెనీలకు అనుమతులివ్వడం జరిగిందని, ఇప్పటివరకుతెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.23 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుకురావడమైందన్నారు.పెరిగిన ధరల నేపథ్యంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు పామాయిల్ సాగు వైపు చూసే అవకాశం ఉందని, కావునా ఆయిల్ పాం కంపెనీలు ఇందుకోసం సన్నద్ధం కావాలని మంత్రి కోరారు. పామ్ ఆయిల్ సాగు చేయాలనుకునే రైతుల కోసం పామాయిల్ మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.పామాయిల్ రైతుల సంక్షేమం,ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎళ్లవేలలా కృషి చేస్తుందని, ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# ఇందిరా డెయిరీ పనుల్లో వేగం పెంచాలి

**-మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలి**
**-ఉపాధిహామీ క్రింద అడిగిన వారందరికీ పని కల్పించాలి**
**-అధికారులతో సమీక్ష నిర్వహించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**

ఇందిరా డెయిరీ ఏర్పాటుకు సంబంధించి చర్యలు వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివో, ఎంపీవో, డిపిఎం, ఏపీఎం, పంచాయతీ రాజ్, విద్యుత్ అధికారులతో ఇందిరమ్మ డెయిరీ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఇందిరమ్మ డెయిరీ కి సంబంధించి పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాల్లో మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేసి, విజయ డెయిరీ వారిచే కావాల్సిన పరికరాల సేకరణ పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతుకు సంబంధించి బ్యాంక్ ఖాతా నెంబర్ల సేకరణ జరగాలని, ఒక పుస్తకం అందించి, లావాదేవీలన్ని ఆ పుస్తకంలో నమోదు చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో సమన్వయం చేసుకొని, డ్రిప్ తదితర పథకాల లబ్ది పొందేలా చర్యలు చేపట్టాలన్నారు.మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. డిమాండ్ ఉండి, లాభదాయకంగా ఉన్న యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టలన్నారు. మండల మహిళా సమావేశాలకు ఎంపిడివో, ఎంఇఓ,వైద్యాధికారి, సిడిపిఓ తదితర మండల అధికారులు పాల్గొనాలని అదనపు కలెక్టర్ తెలిపారు.నర్సరీలకు సంబంధించి ఆయా ప్రదేశాల్లో డిమాండ్ ఉన్న మొక్కల పెంపకం జరిగేలా చూడాలన్నారు. అవెన్యూ, హెూమ్ స్టెడ్ కు కొన్ని మొక్కలు ఉంచుకొని, మిగతావి ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా పెంచుతున్న మొక్కలు అందించేలా నర్సరీల్లో పెంచాలన్నారు. హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడిల్లో న్యూట్రీ గార్డెన్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.వ్యక్తిగత మరుగుదొడ్ల అవసరం ఉన్న చోట్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో, మార్కెట్ ప్రదేశాల్లో కమ్యూనిటీ టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ప్రదేశాలు గుర్తించి ప్రణాళికాబద్ద చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి అడిగిన వారందరికీ పనులు కల్పించాలన్నారు.లేబర్ బడ్జెట్ పై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్ర పర్యటన లో ఉపాధిహామీ పనుల తనిఖీలు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్,డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి,పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి,అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఎంపిడివో లు,ఎంపీవో లు,డిపిఎం లు,ఏపీఎం లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ భరోసా







**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో బ్రేక్ ఫెయిల్ అవ్వడంతో అదుపు తప్పిన సిటీ సెంట్రల్ స్కూల్ బస్ లో గాయపడిన విద్యార్థులను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వెంటనే ఆసుపత్రికి చేరుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ గాయపడిన విద్యార్థులకు అత్యవసర వైద్యం అందించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు వైద్య సిబ్బందికి సూచించారు.గాయపడిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో మాట్లాడి, నేను మీకు తోడుగా ఉన్నాను అని వారికి ధైర్యం చెప్పారు.అనంతరం స్కూల్ యాజమాన్యానికి ఫోన్ చేసి, విద్యార్థులు గాయపడిన ఇన్ని గంటలు అవుతున్నా మీరు ఇంకా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లల స్కూల్ బస్ ఫిట్నెస్ సరిగా లేకుండా ఎలా నడిపించారని వారిపై తీవ్రంగా మండిపడ్డారు.విద్యార్థులకు దగ్గరుండి ఎక్స్-రే తీసి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే డాక్టర్లను సమీపంలోనే ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. అత్యవసరంగా అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలనే సూచనలు ఇచ్చారు.వారితోపాటు కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ డిజి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు







**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ ఆర్ డిజి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి. జానీ అధ్యక్షతన మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ పట్టణ శాసనసభ్యులు బిఎల్ఆర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సాంప్రదాయలు మరియు పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా పిల్లల భవిష్యత్తును ఉద్దేశించి వారి అభివృద్ధి మార్గాలను ఎంతో చక్కగా వివరించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆట పాటల్లో పాల్గొన్నారు. రావణాసురుడి యొక్క దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. బిఎల్ఆర్ తో పాటు ఎస్ ఆర్ సంస్థ యొక్క చీఫ్ జోనల్ ఇంచార్జ్ మనోజ్ , శ్రీధర్, డీజీఎం జిఎల్ఆర్, డిస్టిక్ జోనల్ ఇంచార్జ్ సురేష్ , క్రాంతి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలంలో రెచ్చిపోయిన ఇసుక మాఫియా

**-నంబర్లు లేని ట్రాక్టర్లతో అక్రమ ఇసుక తరలింపు**
**-రోడ్లపై హై స్పీడ్ గా ఇసుక ట్రాక్టర్లు**
**-దుమ్ము ధూళితో యిబ్బంది పడుతున్న వాహన దారులు, ప్రజలు**
**-కేసు పెట్టిన తూతూ మంత్రాంగా అధికారుల పనులు**
**-అధికారులకు ఇసుక మామూళ్ళు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**

తిరుమలాయపాలెం మండలం, కాకరవాయి, ముజాహిద్ పురం,హైదర్ సాయి పేట గ్రామం శివారు పడమటి తండా లో ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. ఇసుక అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు ట్రాక్టర్లుగా సాగిపోతోంది. కొందరు అధికారులు, కాంట్రాక్టర్ల మిలాఖత్‌తో ఇసుక దందా కొత్తపుంతలు తొక్కుతోంది. తెల్లవారింది మొదలు రాత్రి పొద్దుపోయే వరకు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా,వాగులను వంకలను వర్రేలను సైతం వదలకుండా ఇసుక తవ్వకాలతో రావి చెట్టు తండా పడమటి తండా,పక్కనే ఉన్న ఆకేరుని,కాకరవాయి ఎరుని గుల్ల చేస్తున్నారని,ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న ఈ అక్రమ దందాకు అధికారుల అండదండలు ఉన్నట్లుగా స్పష్టమవుతోంది మహా అయితే మామూల్లు ఇవ్వని ట్రాక్టర్లు పట్టుకొని ఆ తర్వాత అంతా సెట్ అయ్యాక నామమాత్రపు ఫైన్ లు కట్టించుకుని సెటిల్మెంట్ చేసుకొని వదిలి వేస్తున్నట్టు సమాచారం తెల్లవారుజామునే వరంగల్ టు ఖమ్మం హైవేపై ఇసుక ట్రాక్టర్లు నిండిపోయి కనిపిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు,పోలీస్ స్టేషన్లను దాటుకుంటూ వెళుతూ ప్రభుత్వ అధికారులకు నమస్తే లు పెడుతూ మరి ఇసుకసురులు గమ్యాలు చేరుకోవడం విశేషం.. ట్రాక్టర్ల యూనియన్ల లీడర్లను సైతం గుర్తుంచుకునే స్థాయిలో పరిచయాలు ఏర్పడడంతో ఏ ట్రాక్టర్ ఎవరిదో గుర్తుంచుకునే స్థాయిలో ఉండటంతో కొందరు ప్రభుత్వ అధికారులు ఇట్టే కనిపెట్టి వదిలి వేయడం జరుగుతుందని మండల ప్రజలలో సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.దీన్ని నియంత్రించాల్సిన కొందరు అధికారులు కళ్లు మూసుకోవడంతో వేల టన్నుల ఇసుక పక్కదారి పడుతోంది. దోచుకునే వారికి దోచుకున్నంత అన్న చందంగా.. కళ్లముందే అక్రమ దందా సాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.టార్గెట్ కోసం మొక్కుబడిగా కేసులు పెట్టి అధికారులు కేసు అయిపోయింది అనిపిస్తున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# పేద ప్రజల పక్షాన నిలిచే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్...


## -వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి...

**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
పేద ప్రజల పక్షాన నిలిచే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ రోడ్ లోని ఏ ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రఘునాథపల్లి,లింగాల ఘనపూర్ మండలాల కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రఘునాథల్లి మండలానికి సంబందించిన 79మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 79లక్షల 09వేల 164రూపాయల విలువగల చెక్కులను,అలాగే 13మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 4లక్షల 36వేల విలువగల చెక్కులను, లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన 4గురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 4లక్షల 464రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన వారి 5 కుటుంబాలకు ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున మొత్తం 25లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎంపీ, ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేద ప్రజలకు అండగా నిలవడమే కాదు వారి అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.అక్టోబర్ 3నుండి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.దసరా నాటికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాన్ని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలకులు వేల ఎకరాల భూములను కబ్జా చేశారాని, వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఒకే కుటుంబం చేతిలో తెలంగాణ నాశనం అయిందని,అధికారం అడ్డుపెట్టుకొని అహంకారంతో అవినీతికి పాల్పడితే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని నిరూపితం అయిందని అన్నారు.మీ అందరి సహకారంతో ప్రజలు కోరుకునే విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

-ఎంపీ డాక్టర్ కడియం కావ్య



రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా పేద ప్రజల సంక్షేమానికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.రానున్న రోజులలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) రోహిత్ సింగ్, ఎమ్మార్వో, ఎంపిడివో, విద్యుత్ శాఖ డీఈలు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మంగ జగన్ ఏకగ్రీవంగా ఎన్నిక

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర సంఘము ఆధ్వర్యంలో జిల్లా మహా సభను మంగళవారం భువనగిరి ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నీ వేశారు. ఈ కమిటీ లో మన వలిగొండ మండలవాసి సుంకిశాల గ్రామానికి చెందిన రైతు మంగ జగన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాడుతామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల రైతు రుణమాఫీని ఏ విధమైన నిబంధన లేకుండా అప్పటికప్పుడు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.రైతులకు,కౌలు రైతులకు ఎకరానికి 15,000 రూపాయలు ఇవ్వాలని,రైతు కూలీలకు ఆడవారికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, రైతు పండించిన అన్ని పంటలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని,ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.నాపై నమ్మకంతో జిల్లా కమిటీ లో స్థానం కల్పించిన ప్రతి ఒక్క నాయకునికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆయన అన్నారు.

# ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## -ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై రాజ్ కుమార్




**పినపాక /తరంగాలు**



పండగలు మన సాంప్రదాయాలు సంస్కృతికి ఆధారాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజకుమార్ అన్నారు. మంగళవారం పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు లో గల ఎక్సెలెంట్ భాష హైస్కూల్ లో బతుకమ్మ వేడుకలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.విద్యార్థులు, ఉపాధ్యాయుల నడుమ ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ బతుకమ్మ పాటలకు సాంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి ఆడి పాడారు.విద్యార్థులు ఆటపాటలతో పాఠశాల పండగ వాతావరణం ల తయారైంది. విద్యార్థినులు,పాఠశాల ఆవరణం లో బతుకమ్మ పాటలకు కోలాటం డ్యాన్స్ లు ప్రదర్శించారు.కోలాటలు, నృత్యం ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రదర్శన కనబర్చాలని అన్నారు. అలాగే విద్యార్థులకు పండగల విశిష్టత గురించి తెలియజేస్తు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్స్ చైర్మన్ ఎండీ ఖాదర్, ఎండీ యాకుబ్ షరీఫ్, డైరెక్టర్స్ ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, సీనియర్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

## -జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు డా.మునీర్ అహ్మద్ షరీఫ్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల మొదటి తారీకు మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ మరియు జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడపూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. ప్రముఖ వైద్యులు డా.బాలాజీ ఎండి మరియు డాక్టర్ .జాడి రాజు



జనరల్ సర్జన్ డాక్టర్ తులసీరామ్ ఎం బి బి ఎస్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ మీసా రోహిత్ ఎం.డి మాట్లాడుతూ ప్రజలు వైద్య శిబిరాలలో పాల్గొని తమకు ఉన్న జబ్బులో సంబంధించి ఉచిత సలహాలు సూచనలు తీసుకొని కొద్దిపాటి మందులతో జీవిత కాలాన్ని మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. జనయేత్రీ ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి సభ్యులుగా చేరి తమ సంస్థ కి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ,దంత వైద్యులు నాగు నాయక్, కంటి వైద్యులు వికాస్ కుమార్ రోగులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.ల్యాబ్ టెక్నీషియన్లు రమణారెడ్డి,,యాదగిరి, కృష్ణ, ఉచితం గా బీపీ, షుగర్ మరియు థైరాయిడ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రతినిధులు

1) గూడపూరి లక్ష్మణ్ అధ్యక్షులు
2)రావూరి రవి నాయక్ 17వ వార్డు కౌన్సిలర్, అసోసియేట్ అధ్యక్షులు
3) దోమకొండ సుధాకర్ ఉపాధ్యక్షులు॥
4)వడ్డే రాజు సంయుక్త కార్యదర్శి ।
5) నూకల వేణుగోపాల్ రెడ్డి సంయుక్త కార్యదర్శి ॥

డైరెక్టర్లు పాల్ రెడ్డి కృష్ణారెడ్డి, పొదిలి శ్రీనివాస్,కామిశెట్టి సత్యనారాయణ, బీరపువ్వ నాగేశ్వరరావు, కోడి రెక్క మల్లయ్య,జంజిరాల. ఇద్దయ్య, పరంగి సైదులు,గడగోజు అశోక చారి తదితరులు పాల్గొన్నారు. మరియు జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు షాహిర్ ,చరణ్ ,రఫీ, రాఘవ, ఫహీం, పాండు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మంగళవారం రోజున స్కూల్ యూనిఫామ్ తో పాఠశాలకు వచ్చే విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులను ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలకు రావడం జరిగింది.బతుకమ్మలను మధ్య ఉంచి విద్యార్థులు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అని గొంతు ఎత్తి పాడారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రమ మాట్లాడుతూ ఎవరైనా భగవంతుడిని పువ్వులతో పూజిస్తారని కానీ పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ అన్నారు.తొమ్మిది రోజులపాటు జరిగే ఈ బతుకమ్మ వేడుకలలో రోజుకు ఒక పేరుతో బతుకమ్మలను పేరుస్తారన్నారు.అనంతరం విద్యార్థులు గ్రామంలోని వీధుల గుండా కోలాటాలు వేస్తూ బతుకమ్మలతో ర్యాలీ తీయడం ఎంతగానో ఆకట్టుకున్నది చిన్నారులు బతుకమ్మ పాటలు పాడగా ఈ పాటలకు గాను మన పాఠశాలలో 1994-95 లో 7వ తరగతి చదివిన బ్యాచ్ వాళ్ళు బాగా పాడిన వారందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గంధసిరి శ్రావణ్ స్కూల్ చైర్మన్ హసీనా ఉపాధ్యాయ బృందం మహిళా సంఘాలు యువకులు పిల్లల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతను అత్యధికంగా బీజేపీలో చేర్చాలి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా యువమోర్చా సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ అధ్యక్షతన యాదగిరిగుట్ట గోశాల కల్యాణ మండపంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దూరి చిత్తరంజన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతి గ్రామాలలోని ప్రతి ఒక్క యువతకు సభ్యత్వం ఇప్పించాలని ప్రధాని నరేంద్ర మోడీకి యువత ఆకర్షితులై ఉన్నారు. వారిని భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం చేయించి మోడీకి గిఫ్ట్ గా ఇవ్వాలని యువత ప్రత్యక్ష రాజకీయాల్లో ముందుండాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు దయ్యాల కుమార్, మేకల పాండు, భువనగిరి సదానందం, మంగు నరసింహారావు, కనుకుంట్ల రమేష్, వినోద్, జాదవ్,సంతోష్, జానకిరామ్, విజయ్, ప్రశాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన కు యువత ముందుకు రావాలి

## -రూరల్ సీఐ సర్వయ్య

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**



ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలను చైతన్యవంతం చేయడానికి యువత ముందుకు రావాలని మహబూబాబాద్ జిల్లా రూరల్ సీఐ సర్వయ్య పిలుపునిచ్చారు మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు మెమొంటో. సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థినులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ గంజాయి మద్యపానం దురాలవాట్లకు యువత ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా వారిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలకు సమాజంలో చెడ్డ పేరు తీసుకువస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క యువతి యువకులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలను అలవాటు చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్. కళాశాల ప్రిన్సిపల్ అజీజ్ బేగ్. ఎన్ ఎస్ ఎస్ పీవో మధు.స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ మాచర్ల .స్టేట్ ఉమెన్స్ సెల్ సభ్యురాలు వాణి. జనరల్ సెక్రెటరీ మడిపెద్ది సంధ్య. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్. కొనకటి మహేందర్ రెడ్డి.నరేష్.పొలుసాని విక్రమ్ రావు. విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జిగా మేకల సుమన్



**తరంగాలు/ నడికూడ**

ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జిగా మేకల సుమన్ ను నియమిస్తున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రకటించారు. తెలంగాణ గడ్డ పై బిసి, యస్ సి, యస్ టి, మైనారిటీల రాజ్యాధికారం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ సర్వాయి పాపన్న గౌడ్, సమ్మక్క సారక్కల రాజ్య స్థాపన కోసం పనిచేయాలని సూచించారు. నన్ను నమ్మి నాకు భాద్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ కి మేకల సుమన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు సాయిబాబా, రాజు, రవీందర్, రమేష్, ప్రసాద్, మురళి, రవి, సునీల్, శ్రావణ్, పూర్ణచందర్, శ్రీకాంత్, చిరంజీవి, తరుణ్ లకు సుమన్ అభినందనలు తెలిపారు

# పదోవ వార్డ్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు..



**తరంగాలు/పరకాల**

పరకాల పదవ వార్డ్ కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో మమతా నగర్ కాలనీలో నేడు నిర్వహించబోయే చిన్న బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కాలనీ వాసులు మహిళలు ఆడపడుచులు పిల్లలు సౌకర్యార్థం బతుకమ్మ ఆడుకొనే స్థలంలోని పిచ్చి చెట్లను మునిసిపల్ సిబ్బంది ట్రాక్టర్ సహాయంతో తొలగించి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుటకు గాను విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ లావణ్య రమేష్ మాట్లాడుతూ తెలుగింటి ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కనువిందు చేసే గొప్ప పండుగ మన బతుకమ్మ పండుగ అని అలాంటి బతుకమ్మ పండుగను ఆడపడుచులు ఆనందంగా బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించు కొలవాలని కోరారు.

# శ్రీ వేద స్కూల్లో బతుకమ్మ సంబరాలు.



**తరంగాలు/శయంపేట**

శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాలలోని బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవ పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక రెడ్డి, వేద, కీర్తి రెడ్డి, సల్మా విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద నాగారం ఉన్నత పాఠశాలలో ఘనంగాబతుకమ్మ సంబరాలు




**నర్సింహులపేట - తరంగాలు**

మండల కేంద్రంలోని పెద్ద నాగారం ఉన్నత పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు విద్యార్థులు. దసరా సెలవులు రావడంతో బతుకమ్మ చేసుకుని సమయం లేనందున విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి బతుకమ్మను చేసి సంతోషాలతో బతుకమ్మ పేర్చి ఆడి పాడి బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సికిందర్, పాఠశాల ఉపాధ్యాయులులచ్చు, నగేష్, రాజు, బాల వేణు, మహేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు,దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి






**-రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**

**-నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి....**





**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**

బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని,రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతంలో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరైనారు.నగర మేయర్ గుండు సుధారాణి,నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి సమీక్షించి, సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా, బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు, దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్, పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యం, సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ, పురుషుల, పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్ లు, అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు.

**-నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ**

అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీ డబ్ల్యూ ఎం సి ముందుకు వెళుతున్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరపున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ**

సద్దుల బతుకమ్మ, దసరా నిర్వహించుకొనుటకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**-వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ**

బతుకమ్మ, దసరా వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, గుండు పూర్ణచందర్, మధుసూదన్ రాం మూర్తి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



**తరంగాలు/పరకాల**

పరకాల పట్టణంలో ఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో బతుకమ్మ పాటలతో చేసిన నృత్యాలు చూపులను ఆ కట్టుకున్నాయి విద్యార్థిని. విద్యార్థుల తల్లిదండ్రులు బతుకమ్మ సంబరాలకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ వైస్ ప్రిన్సిపాల్ రతన్ ప్రసాద్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ మిత్ర బృందం పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి విజయ శ్రీ మాట్లాడుతూ ధర్మ గంద్రుడు అనే రాజుకు వంద మంది కుమారులు పుడతారు వారంతా యుద్ధంలో చనిపోతారు. చాలా సంవత్సరాల తర్వాత లక్ష్మీదేవి అనుగ్రహం వల్ల ఆడపిల్ల పుడుతుంది ఆ పాపకు బతుకమ్మ అని నామకరణం చేస్తారు. ఇలా క్రమంగా బతుకమ్మ గా పూజలు అందుకుంది ఇది పూల జాతర ఈ పండుగ సెప్టెంబర్ లేదా అక్టోబర్ మాసంలో వస్తుంది బహుళ అమావాస్య మొదలుకొని తొమ్మిది రోజులపాటు తొమ్మిది పేర్లతో బతుకమ్మను పూజించి తొమ్మిది రకాల ప్రసాదాలు నైవేద్యంగా చేస్తారు. తీరొక్క పూలతో అలంకరించి తమ బ్రతుకులు పచ్చదనంగా నిండాలని గౌరీ మాతకు వేడుకుంటారు. విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి సంస్కృతులను సంప్రదాయాలను అలవర్చుకోవాలని చెబుతూ తమ ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ బడ్జెట్లో పనులు ఎంపిక చేసి గ్రామపంచాయతీ లో తీర్మానాలు చేయాలి..

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**



**తరంగాలు/పరకాల**

మంగళవారం రోజు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో యం.పి.డి.ఓ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో భాగస్వామ్య ప్రణాళిక పద్ధతిలో ఉపాధి హామీ పనుల ఎంపిక మరియు లేబర్ బడ్జెట్ తయారు చేయుటకు గాను అవగాహన కల్పించడం జరిగింది. పరకాల మండలంలోని 10 గ్రామపంచాయతీలలో రాబోవు ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 74 వేల 418 పని దినాలు, వాటికి సరిపోవు పనులను గుర్తించాలని మరియు కూలీల ఖర్చుకు గాను 8 కోట్ల 23 లక్షల 20వేల రూపాయలు, సామాగ్రి ఖర్చుకు గాను 5 కోట్ల 48 లక్షల 80000 రూపాయలకు గాను లేబర్ బడ్జెట్ అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. అక్టోబర్ 2 న అన్ని గ్రామాలలో లేబర్ బడ్జెట్ కొరకు ప్లానింగ్ ప్రాసెస్ లో భాగంగా అన్ని గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేయాలని మరియు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారము పరకాల మండలంలోని 10 గ్రామపంచాయతీలలో లేబర్ బడ్జెట్లో పనులు ఎంపిక చేసి గ్రామపంచాయతీ తీర్మానాలు చేయాలని అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, ఏపిఓ ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్ సుమలత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు చిన్న తనం నుంచే పెద్దలను గౌరవించడం నేర్పించాలి...




## -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
ప్రతి ఒక్కరి జీవితంలో ఈ అవసానదశ తప్పని సరిగా వస్తుందని, పెద్దలను గౌరవించడం అనే సంస్కారాన్ని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు చిన్న తనం నుంచే అలవాటు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై ముందుగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో అన్ని అనుభవాలను చవిచూసిన మీ ఆలోచనలు అమూల్యమైనవని, మీలో ప్రభుత్వ ఉద్యోగులు ఉండవచ్చు, టీచర్లు కూడా ఉండి అంటారు అని,మీ ఆలోచనలు,మీ జీవిత అనుభవాలను ఈ తరం పిల్లలకు అవసరం అని పేర్కొన్నారు. ఉత్సాహం అంతులైన వారు మీలో ఎవరైనా ఉన్నట్లు ఐతే ప్రభుత్వ పాఠశాలల పిల్లలకి మీ ఆలోచనలు,మీ సలహాలు ఎంతగానో అవసరం ఉన్నాయని,ఇందుకు అవకాశం కల్పించుటకు దిశ నిర్దేశం చేయుటకు విద్య శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయగలనని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గౌరవంగా జీవించే హక్కు ఉందని, ప్రస్తుత పరిస్థితుల దృశ్య ప్రజావాణి లో వృద్దులకు సంబందించిన దరఖాస్తులు దాదాపుగా వస్తున్నాయని అన్నారు. పిల్లలు తమ తల్లిదండ్రులపై నిర్లక్ష్యం చేసినట్లయితే అందుకు చట్టాలు ఉన్నాయని అవసాన దశలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అందుకు ట్రిబ్యునల్ అధికారిగా జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారిలో వ్యవహారిస్తారని, ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ ల సమస్యల పరిష్కారానికి చట్టం ఉందని, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం జరుగుండని, అందుకు ఆర్డీవో కి పూర్తి నిర్ణయం తీసుకునే అధికారం కలదని, ఈ మధ్య నా చాలా దరఖాస్తులు వచ్చాయని, వాటిని జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని న్యాయం జరిగేలా చేయడం జరిగిందని, ఇకముందు కూడా వృద్ధుల సమస్యల పైన వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ , పోలీసు యంత్రాంగం ,న్యాయ నిపుణులచే సమస్యలు త్వరగా పారిష్కరించుటకు కృషి చేస్తానని అన్నారు.
డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సురేష్ మాట్లాడుతూ తల్లి తండ్రుల పోషణ ,సంరక్షణ చట్టం గురించి అవగాహన కల్పించారు. అలాగే సీనియర్ సిటిజన్స్ కి ఎలాంటి సహాయం కావాలన్నా తక్షణమే స్పందించి పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లలకు ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసే ముందు లీగల్ గా కలిసి చేయాలని..ఒకవేల పిల్లలకు ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే గిఫ్ట్ డీడ్ మాత్రమే చేయాలనీ, సేల్ డీడ్ చేయవద్దని సూచించారు. జిల్లా వైద్య అధికారి – వెంకటరమణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం పట్ల పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రోజు మెడిటేషన్ చేయాల్సిందిగా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు. జిల్లాలో అపుడపుడు సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ క్యాంప్స్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. బ్రహ్మకుమారీస్ – కల్పన సిస్టర్స్ మాట్లాడుతూ వయోవృద్ధులు వయస్సుతో సంబంధం లేకుండా అన్ని పనులు చేసుకోవాలని, శారీరకంగా మానసికంగా కుమిలిపోకుండా ఉల్లాసంగా ఉండాలని సూచించారు. ఎల్లప్పుడూ నవ్వుతు ఉండటం వల్ల చాలా ఉత్సాహంగా ఉంటామని అందరూ కూడా అలాగే నవ్వుతు ఉండాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జె. హైమావతి మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్స్ కి సీనియర్ సిటిజెన్ కార్డ్స్ ఇవ్వబడుతున్నాయని తెలిపారు. పిల్లలు సరిగ్గా చూసుకోని తల్లి తండ్రులు మరియు వారి సమస్యలను మా దృష్టికి తీసుకోని రావాలని, వారికి సఖి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేసి వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలియజేసారు. వయోవృద్ధులను ఇబ్బందులకు గురి చేసిన, తిట్టిన మరియు కొట్టిన వారికి చట్ట పరమైన చర్యలు వుంటాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే నిరాశ్రయులు అయినా వారిని రెస్క్యూ చేసి ప్రాథమిక చికిత్స కల్పించి ఓల్డ్ ఏజ్ హోమ్స్ లో పెట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబెర్స్ ని, మరియు 102 సంవత్సరాల వయోవృద్ధుడు మాధవ రావుని (కర్రసాము చేస్తాడు )కలెక్టర్ సత్కరించారు. అలాగే వారోత్సవాలలో భాగంగా ఓల్డ్ ఏజ్ హోమ్స్ లో పలు క్రీడాలలో గెలుపొందిన వయోవృద్ధులకు బహుమతులు అందించడం జరిగింది. చివరిగా వయోవృద్ధులతో ప్రతిజ్ఞ చేపించి హాజరైన వయోవృద్దులకు భోజన పాకెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీ ఈ లో జ్ఞానేశ్వర్, డిఆర్డిఏ ఏ ఈ పరమాత్మ , సీడీపీఓ లు విద్యా, దెబోరా, మధురిమ,సీనియర్ జూనియర్ అసిస్టెంట్ అరుణదేవి, హేమలత, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ అనిరుద్ యాదవ్, సఖి సిఏ శ్రీలత, కోర్డినేటర్ పావని, హర్షిత, సుజాత, జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబెర్స్ మల్లారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, రవీందర్, చంద్రశేఖర్, అలాగే జిల్లాలోని పలు సీనియర్ సిటిజెన్ అసోసియేషన్స్, ఓల్డ్ ఏజ్ హెూమ్స్ నిర్వాహకులు అలాగే వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సీతక్క ను కలిసిన

## -చెన్నూర్ ఎమ్మెల్యే డా.వివేక్ వెంకటస్వామి...



**తరంగాలు /ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి :**
హైదరాబాద్ సెక్రటేరియట్ లో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సీతక్క ను చెన్నూర్ ఎమ్మెల్యే డా.వివేక్ వెంకటస్వామి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గంలో నూతన రహదారులకు నిధులు,వరదల వలన నష్టపోయిన రోడ్లను వెంటనే బాగు చేయించడానికి నిధులను విడుదల చేయాలని ఎమ్మెల్యే డా.వివేక్ వెంకటస్వామి మంత్రులను కోరారు. అనుకూలంగా స్పందించిన మంత్రులు ఆర్ అండ్ బి నిధుల నుండి 57కోట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంజూరు చేశారు. పంచాయతీ శాఖ నిధుల నుండి 21 కోట్లు మంత్రి సీతక్క మంజూరు చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రులకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎండు గంజాయి పట్టివేత

**ప్రతినిధి /జఫర్గడ్:**
ఎండు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని జఫర్గడ్ పోలీసులు పట్టుకున్నారు. జఫ్ఫర్గడ్ ఎస్సై బి. రాంచరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒక వ్యక్తి ఎండు గంజాయి విక్రయించేందుకు జఫ్ఫర్గడ్ వైపుకు వస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు జఫ్ఫర్గడ్ ఎస్సై బి. రాంచరణ్ ,సిబ్బందితో కలిసి సాగరం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి తన టి ఎస్ 27 ఎఫ్ 7937 నెంబర్ గల రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ పై వస్తు మా పోలీస్ సిబ్బందిని చూసి అతను పారిపోయే క్రమంలో అతన్ని వెంబడించి పట్టుకొని విచారించగా తన పేరు రడపాక దివాకర్ ఏల్లయ్య, అతని వయసు 26 సం,మాదిగ, వృత్తి: వ్యవసాయం, తమ్మడపల్లి (ఐ) గ్రామం, జఫ్ఫర్ఘడ్ మండలం అని తెలిపాడు. పంచుల సమక్షంలో అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద 250 గ్రాముల ఎండు గంజాయి దొరికింది. గంజాయి, ద్వి చక్ర వాహనం ,మొబైల్ ను సీజ్ చేయడం తో పాటు అతని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# బతుకమ్మ పండగ ను ఆడపడుచులు అందరూ ఘనంగా నిర్వహించుకోవాలి..

## -ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ ఆర్ డి జి స్కూల్ లలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ విద్యార్థులతో కలిసి బతుకమ్మ కి పూజించి బతుకమ్మ ఆడటం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మన తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ వేడుకలను ముందుగానే ఇలా చిన్నారులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. అలాగే రేపటి నుంచి ప్రారంభమయ్యే ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు సద్దుల బతుకమ్మ వరకు జరిగే ఈ 9 రోజుల బతుకమ్మ ఉత్సవాలను మన మిర్యాలగూడ నియోజకవర్గ ఆడపడుచుల అందరూ ఎలాంటి ఆటంకాలు లేకుండా ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ ఆడపడుచులకు మరియు ప్రజలకు అందరికీ ముందస్తు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం



**తరంగాలు/పరకాల**
మంగళవారం రోజున పరకాల పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కి సిపిఎం పార్టీ నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పరకాల పట్టణంలో ఉన్న సెంట్రల్ లైటింగ్స్ అంబేద్కర్ సెంటర్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు అలాగే పరకాల మొత్తంలోని మెయిన్ రోడ్ అలాగే వాడలల్లో ఇంటి సమీపాల్లో వీధి దీపాలు వెలుగుగాక ప్రజలు వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీధి దీపాలు మరమ్మత్తు పనులు చేపించి వెలుగు ఇచ్చేలా చూడాలని పరకాల పట్టణంలో ఉన్న 22 వార్డుల సమస్యలు పరిష్కరించాలి రోడ్లు మరియు డ్రైనేజీలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ కమిషనర్ పర్యటించి సమస్యలను పరిష్కరించాలి అని కోరగా వెంటనే మున్సిపల్ కమిషనర్ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్, హేమంత్, ఈశ్వర్, సాయి, తేజ, శివ, అరవింద్ లు పాల్గొన్నారు.


# పిడిఎస్యు 50 వసంతాల సభను విజయవంతం చేయండి

## -పిడిఎస్యు తొర్రూరు డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్



**మరిపెడ-తరంగాలు**
మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల పిడిఎస్యు అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో పిడిఎస్యు 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ అక్టోబర్ 24వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను విజయవంతం చేయాలన్నారు మేధావులు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జార్జిరెడ్డి ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో పిడిఎస్యు ఎల్లప్పుడూ ముందు వరుసన ఉంటుందని అదేవిధంగా నేటి విద్యా రంగంలో వచ్చిన అనేక మార్పులకు పిడిఎస్యు అలుపెరుగని పోరాటమే కారణమన్నారు, పాలకులు ఎవరైనా ప్రభుత్వాలకు తలవంచకుండ విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం పిడిఎస్యు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రావ్య,రమ్య, స్రవంతి, రవళి,సౌమ్య, నిర్మల, ప్రణవి, నవీన్, అరుణ్,వెంకట్, అరవింద్,శశి, వినీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎండీ మొహాసిన్ బిన్ అహ్మద్...



**తరంగాలు /అడవిదేవులపల్లి:**
అడవిదేవులపల్లి ఎంపీడీఓ పి.కరుణాకర్ రావు సెలవు పై వెళ్లారు. దింతో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఎండీ మొహాసిన్ బిన్ అహ్మద్ కి అడవిదేవులపల్లి ఎంపీడీఓ గా పూర్తి అదనపు భాద్యతలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎండీ మొహాసిన్ బిన్ అహ్మద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుండి వెలుబడే ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషిచేస్తానని తెలిపారు.

# ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం





**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :** చెన్నారావుపేట జాగృతి విద్యానికేతన్ నందు వయోవృద్ధుల సంక్షేమ సంఘం సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నారావుపేట తహసిల్దార్ హాజరై మాట్లాడారు. పెద్దలు ఇంటికి మామిడి తోరణాల లాంటి వారని, పెద్దలు ఉన్న ఇల్లు శుభ గృహం అని అన్నారు. పెద్దలను రక్షించుటలో ప్రభుత్వపరంగా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అభివృద్ధి శాఖ అధికారిని శ్రీవాణి మాట్లాడుతూ మీ సమస్యలు ఏవి ఉన్నా మా దృష్టికి తీసుకుని రండి, అలాగే కన్న పిల్లల చేతిలో పూర్తి ఆస్తులను అప్పజెప్పకుండా కొంతమేర మీ వద్ద ఆస్తి నగదు చేతిలో ఉండేట్టుగా చూసుకుంటే మీకు జీవితం ఎంతో భరోసాను ఇస్తుందన్నారు. కన్నపిల్లల విషయంలో జోక్యం చేసుకోకుండా ఉండడమే మంచిదని తెలిపారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ వయవృద్ధుల సంఘం 2007లో చట్టబద్ధమైందని తెలిపారు. ఇప్పుడు భారతదేశంలో 11 శాతం గా ఉన్నటువంటి వృద్ధులు 2,100 సంవత్సరానికి అది 25 శాతం గా పెరుగవచ్చునన్నారు. మన సంఘం రిజిస్ట్రేషన్ అయిందని తెలిపారు. డీకే సెంటర్ తప్పనిసరి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ ఐ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వయోజనుల పట్ల మేము చట్టపరమైన రక్షణ కల్పిస్తానని సభాముఖంగా తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి మాట్లాడుతూ' ఈ సంఘం ఏర్పడి ఆరు నెలలు అయిందని దీనిలో సభ్యులు 120 మంది ఉన్నారని, 50 కార్డులు పవన్ కుమార్ ఎమ్మార్వో చేతులమీదుగా ఐడి కార్డులు పంపకం చేయడం జరిగిందని తెలియజేశారు. కోశాధికారి వరంగంటి కుమారస్వామి వయోవృద్ధుల ప్రాముఖ్యతను దీనికి సంబంధించిన చట్టాలను హక్కులను విధివిధానాలను వివరించారు. సిద్ధార్థ విద్యా లయాల వ్యవస్థాపకులు కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వయవృద్ధుల సంఘానికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సంఘానికి ఒక వేదికను ఏర్పరచుటకు తన సొంత ఖర్చులతో గదిని నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎనబై సం.రాలు దాటిన వయో వృద్ధులు సలేంద్ర భాగయ్య, కేతిరి సమ్మిరెడ్డి, తోట ఆనందం, నాంపల్లి చంద్రయ్య, వనపర్తి కొమురయ్య లకు సన్మానం చేశారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బరుపట్ల పట్టమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వట్టి తిరుపతిరెడ్డి బాదిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. వాటే శ్రీనివాస్ రెడ్డి, మండ నరేందర్, కొత్వల రాజు, జొన్న రాజిరెడ్డి, కొయ్యడి ఎల్ల గౌడ్, సమ్మెట బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో డీజే వినియోగంపై నిషేధం


**-వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా**



**తరంగలు/ఉమ్మడి జిల్లా/క్రైమ్:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా ప్రజలు, ముఖ్యం గా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణం తో ఇకపై వరంగల్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డి. జే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందన్నారు పోలీస్ కమిషనర్ తెలిపారు

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు విజయవంతం చేయాలి..

**-నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ స్వతంత్ర సమరయోధులు, మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నేడు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కిషన్ సెల్ విభాగం, విద్యార్థులు నాయకులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ అభిమాన సంఘాల నాయకులు, ప్రతి ఒక్కరూ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి కోరారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్ నాయక్ కి సన్మానం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ: ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కొర్ర కృష్ణకాంత్ నాయక్‌ను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించినట్లు బీసీ సంఘం నాయకులు చేగొండి మురళి యాదవ్ మరియు కెపి రాజు తెలిపారు. సమావేశం ప్రకారం, కొర్ర కృష్ణకాంత్ నాయక్ ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందుకున్నారు. వారి పాఠశాలకు వెళ్లి బీసీ సంఘం నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గురించి మురళి యాదవ్ పేర్కొనగా, విద్యార్థులకు మెరుగైన విద్యను పేద పిల్లలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం ఎంతో సంతోషదాయకం" అని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, తావుర్య, సంతోష్, అనితజ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, కరుణాకర్, వెంకట్రాం రెడ్డి, బేబీ రాణి, కాంతయ్య, పద్మావతి, అప్పమాంబ వినోద, రేణుక, సుప్రజ, సీమా, నస్రిన్, ధనమ్మ, విజయలక్ష్మి, పేరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుక విద్యారంగంలో ఉన్నతమైన ప్రస్థానానికి పునాది ఏర్పరచడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు అందుబాటులో ఉన్న అవకాశాలను మరింత మెరుగుపరుస్తుందని ప్రతి ఒక్కరు అభిప్రాయపడ్డారు.

## మంత్రి కొండా సురేఖ పై

# అభ్యంతరకర పోస్టులను నిరసిస్తూ







**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కె.పి.హెచ్.బి లో**

**-శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దగ్ధం**

**-కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం**

**-ఫోటోలపై మహిళలు చెప్పుతో కొడుతూ దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన మహిళా కాంగ్రెస్ నేతలు**

**కూకట్ పల్లి తరంగాలు** రాష్ట్ర దేవాదాశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పై బిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. లికూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్, టి. హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి తో పాటు మహిళా నేతలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కు రఘునందన్ రావు (బీజేపీ ఎంపీ మెదక్ )మెడలో దండ వేశాడని కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి అవమానించిన కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. అంతేగాక వారికి ప్రజలు రాజకీయ కోరికట్టిన బుద్ధి రాలేదని, అందుకే వారికి రాజకీయ సంతాపం తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ బడుగు బలహీనవర్గాల జరిగిన మహిళా అవమానానికి మహిళలు టిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్, హరీష్ రావు కేటీఆర్ లు బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి బలుపు మాటలు మాట్లాడి ఓడిపోవడం జరిగింది ఓడిపోయిన సిగ్గు శరం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో లిమార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర , రేష్మ 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్ గారు, లక్ష్మీనారాయణ , నల్లికాంతత్ , రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ గారు, మారుతి, యమునా,సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, మరి మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ఆటల పోటీల్లో ఢిల్లీ వరల్డ్ విద్యార్థులు అదుర్స్..!

**-రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో సత్తా చాటిన షాద్ నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు..**

**-అభినందించిన పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ సాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు**




**షాద్ నగర్ తరంగాలు** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచి తమ సత్తాను చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోన్ స్థాయి టోర్నమెంట్లో రంగారెడ్డి జిల్లా తరఫున పరుగు పందెం పోటీలలో అండర్ 17-100 మీటర్స్ లో తొమ్మిదవ తరగతికి చెందిన దేవి ప్రియ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. అలాగే అండర్ 17- ఖో, ఖో లో 8వ తరగతికి చెందిన శ్రావ్య మొదటి స్థానంలో గెలుపొందని, అండర్ 14 ఖో,ఖో బాలుర విభాగంలో లక్ష్మీకాంత్ మొదటి స్థానంలో, అండర్ 14 ఖో,ఖో బాలికల విభాగంలో ఏడవ తరగతికి చెందిన తన్వి మొదటి స్థానంలో గెలుపొందారని వివరించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన లక్ష్మీకాంత్, దేవి ప్రియ, తన్వి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యారంగంలో మాత్రమే కాకుండా వివిధ రకముల సంస్కృతిక కార్యకలాపాలలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తుందని, ఇందుకు ఉదాహరణనే విద్యార్థులకు కనబరిచిన ప్రతిభ అని వివరించారు. విద్యార్థులను ప్రోత్సహించడంతో కేవలం పాఠశాలకు పేరు తేవడం కాకుండా జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు పేరు తెచ్చుకున్నందుకు పాఠశాల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ సాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతేకంగా అభినందించారు.